


# ఓ గుమాస్తా వేదన

చతుర్వేదుల నరసావధాని

**తీరిగ్గా తొమ్మిదిన్నరకు భోజనంచేసి, అద్దం ముందు కూర్చుని, ఇంకా నింపాదిగా నా మొహంలోని అందాలను వెతుక్కుంటూ దువ్వుకుంటున్న నాకు వంటింట్లో నుంచి అమ్మ మాటలు లీలగా వినిపిస్తున్నాయి.**

"అందరూ పదింటికల్లా ఆఫీసుకు చేరాలని ఆదరా బాదరాగా భోజనాలు చేసి పరిగెత్తుతారు కదా, వీడు మాత్రం దొర బాబులా పదింటిదాకా ఇంట్లోనుంచి కదల రేమే" అంటోంది మా అమ్మ మా చెల్లెలితో.

నేను అలా వెళ్ళటానికి గల కారణాలు సవిస్తరంగా అమ్మకు చెప్పాలనిపించింది గాని, అవి చెప్పినా ఆవిడకు అర్థం కావని తిన్నగా గదిలోకి వెళ్ళి బట్టలు వేసుకోవటం మొదలు పెట్టాను.

ఈ సారి అమ్మ సరాసరి నా దగ్గరకే వచ్చింది.

"ఇంకా కదలవేరా, పావుతక్కువ పది అయింది. ఆడపిల్లలా ఎంతసేపు యీ సింగారాలు, తొందరగా తెమిలి ఆఫీసుకుపో" ఇంచుమించు కసిరినట్టు చెప్పి ఎలా వచ్చిందో అలా తిన్నగా వంటింట్లోకి వెళ్ళిపోయింది.

ఇక ఇంట్లో వుండటం ఏ మాత్రం సాధ్యం కాని పని అని నిర్ధారించుకుని, డ్రెస్ చేసుకోవటం పూర్తిగానిచ్చి "వెళ్ళొస్తానే అమ్మా, తలుపు వేసుకో" అని చెప్పి బయట పడ్డాను.

మా అమ్మ నా వెనకాలే కొంచెం గట్టిగా తలుపు వేసుకోవటం గమనించి కూడ గమనించనట్టే ముందుకు నడిచాను.

అందరిలా నేను కూడ 'ఆఫీసుకు టయిమైపోతోందీ తొందరగా అన్నం పెట్టవే' అని ఆవిడని తొందర పెట్టాలని, ఆవిడ తొందర తొందరగా వంట చేసి టైముకు అందిస్తే, టైముకు 'అబ్బ టైముకు అందించావే ఎలాగైతే' అని నా చేత అనిపించుకోవాలని ఆవిడ కోరిక.

నేను వుద్యోగంలో చేరిన కొత్తల్లో అలాగే వుండేది. అంటే నేను మా అమ్మను తొందర పెట్టడం, ఆవిడ చకా చకా వంటచేసి పెట్టడం, నేను ఇంకా తొందరగా భోజనం చేసి ఆఫీసుకు పోవటం జరుగుతుండేవి.

కాని ఆఫీసులో చేరిన రెండు సంవత్సరాల తర్వాత ఇలా లేటుగ్గా వెళ్ళడం మొదలు పెట్టాను. ఇంకా లేటుగ్గా వెళ్దామనే నా వుద్దేశ్యం కాని మా అమ్మ తొమ్మిదింబావు కల్లా వంట చేయటం మూలాన్నూ, భోజనంచేసి ఆఫీసుకు బయలుదేరే దాకా తొందర చేయటం వల్లనూ, నాకు తొమ్మిది ముప్పావు కల్లా బయట పడడం తప్పనిసరి అవుతోంది.

బస్ స్టాపుకు వెళ్ళిన రెండు నిమిషాలకే ఓ బస్సు వచ్చింది. పెద్ద రష్ లేకపోయినా, కొంతమంది నుంచొని వున్నారు. నెక్స్ట్ బస్‌లో హాయిగా కూర్చొని వెళ్ళొచ్చు ననుకుని సిగ

# ఓ గుమాస్తా కథ

రెట్స్ కొనటానికి ప్రక్కనే వున్న పాన్‌షాపు కేసి నడిచాను.

తర్వాత బస్ అందుకుని ఆఫీసుకు చేరే టప్పటికి కచ్చితంగా పదిగంటల ఇరవై నిమిషాలయింది. సెషన్ హెడ్ రెడిగా వున్నాడు. రెడ్ పెన్‌తో లేటు మార్కు పెట్టటానికి. 'ప్రతిరోజూ లేటుగా వచ్చేవాడు, ఇవాళ తొందరగా వచ్చాడేమిటబ్బా' అని మనసులో అనుకుంటూ, "ఆగండి గురువుగారూ వచ్చేసాను" అని రెడ్ పెన్ వున్న ఆయన కుడిచేతిని నా ఎడంచేత్తో పట్టుకుని, నా కుడిచేత్తో ఆయన జేబులో నుంచే పెన్ తీసుకుని ఎటెండెన్స్ రిజిస్టరులో సంతకం పెట్టాను.

"థాంక్స్ గురువుగారూ, ఒక్క నిమిషం లేటయినా లేటు మార్కు పడిపోయేదే." అని మళ్లీ ఆయన జేబులో పెన్ పెట్టేసి నా సీటు కేసి నడిచాను.

పాపం మా సెషన్ హెడ్‌ది కొంచెం పెద్ద ఫామిలీ. భార్యకు తరచుగా ఏదో ఒక జబ్బు చేస్తూ వుంటుంది. అందువల్ల నెల్లో పాతిక రోజులు లేటుగా వస్తుంటాడు లేటు మార్కు పెట్టేవాడే లేటుగా వస్తుంటే 'మేం మాత్రం తీసిపోయామా' అని మా క్లర్కుగాళ్లు మంతా కూడ సామాన్యంగా లేటుగానే వస్తుంటాం

కాని మా సెక్షన్ హెడ్ తొందరగా వచ్చినరోజు మాత్రం తనంత పంక్చువల్‌గా వచ్చేవాడు ఈ ప్రపంచంలో లేడన్నట్టుగా పోజుపెట్టి, పదీ ఇరవైకల్లా లేటుమార్కు పెట్టేస్తాడు. అదేమిటని కాస్త చనువున్న వాళ్లు అడిగితే, "టైముకు గాని గో...

ఎలాగూ పెట్టలేను, కనీసం వచ్చిన రోజైనా పెట్టకపోతే ఎలాగయ్యా" అంటాడు.

ఇంతలో 'పోటు'గారు వచ్చారు. పాపం ఆయనకు లేటు మార్కు పడిపోయింది. ఆయన సంతకం పెడుతున్నప్పుడు ఆయన మొహం చూసిన ప్రతివాడికి తెలుస్తుంది, మనస్సులో సెక్షన్ హెడ్‌ని ఎంత ఘోరంగా తిడుతున్నదీ.

ఇంతకీ ఆయనకు 'పోటు' గారని పేరు ఎందుకు వచ్చిందంటే 'మనం పదింటికి ఆఫీసుకు వెళ్లి పొడి చేసేదేమిటి, ఓ సంతకం తప్ప' అంటుంటాడు అందుకని.

నా సీట్లో కూర్చుని డ్రాయరు తెరిచాను. ఆ రోజు అటెండ్ అవాల్సిన లెటర్స్ ఒక్కొక్కటే ఒక పక్క పెట్టాను. అంత తొందర లేని వాటిని భద్రంగా 'పెండింగ్ పాడ్' లో కట్టాను. అర్జంటుగా అటెండ్ అవ్వవలసినవి ఓ పది మాత్రం వున్నాయి.

సీరియస్‌గా ఓ గంట పని చేసిన తర్వాత 'సిగరెట్ కాల్చివస్తే తప్ప బుర్ర పన్చేసేటట్టు లేదు' అని సెక్షన్ హెడ్‌కు వినపడేలా నాకు నేను చెప్పుకుని బయటకు నడిచాను.

బయట కారిడార్ లోకి వచ్చి సిగరెట్ ముట్టించుకుని పచార్లు చేయటం మొదలు పెట్టాను. కారిడార్ ఆ చివరకు వెళ్లీ మళ్లీ వెనక్కు తిరిగేవాణ్ని తిరిగినట్టే వుండి పోయాను. ఎదురుగా గోపి. నేను వాణ్ణి ఎంత ఆశ్చర్యంతో చూస్తుండి పోయానో వాడూ అంతే ఆశ్చర్యంగా నన్ను చూస్తూ నిలుచున్నాడు.

...దుగా తేరుకుని వాడి దగ్గరకువెళ్లి బుజం మీద చేయివేసి "ఏరా! అలా చూస్తూ నిలబడి పోయావేం" అన్నాను.

"ఆశ్చర్యంగాక మరేమిటిరా, నిన్ను ఈ టైములో యిలా చూస్తానని కల్లోగూడ అనుకోలేదు. కారణాలు చెప్పమంటావా, నంబర్‌వన్ నీ చేతిలో సిగరెట్, నంబర్‌టూ ఇప్పుడు టైము పన్నెండు. పదింటికి సీట్లో కూచ్చుని, ఒంటిగంట దాకా కదలని వాడివి యీ టైములో యిలా తిరిగ్గా పచార్లు చేయటం విచిత్రం కాక మరేమిటి?" అన్నాడు.

గోపి నేను యీ ఆఫీసులో ఒకేసారి అడుగు పెట్టాం. ఓ ఆర్నెల్ల తర్వాత వాడు వాళ్ల వూరికి ట్రాన్స్‌ఫర్ చేయించుకున్నాడు. నేను వుద్యోగంలో చేరిన కొత్తల్లో చాలా సిన్సియర్‌గా వర్క్ చేసేవాణ్ణి. ఆఫీసు టైములో తిరిగేవాళ్లని విమర్శిస్తుండేవాణ్ణి. నా ఆశయాల గురించి, దేశాన్ని బాగుచేయటానికి నాకు తోచిన మార్గాల గురించి తీరిక దొరికినప్పుడల్లా లెక్చర్లు ఇస్తుండేవాణ్ణి. అలా ఎన్నో చెప్పిన నేను ఇలా తిరిగ్గా సిగరెట్ తాగుతూ పచార్లు చేయటం వాడికి చాలా ఆశ్చర్యాన్ని కల్గించి వుండవచ్చు.


"తర్వాత అంతా వివరంగా చెప్తాను గాని ముందు కాంటీన్‌కి పద కాస్త కాఫీ తాగుదాం. అసలు ఎప్పుడు వచ్చావు, మీ అమ్మా నాన్నా కులాసాయేనా మీ తమ్ముడేమంటున్నాడు" అని వాడిమీద ప్రశ్నలవర్షం కురిపించాను.

గోపి వాళ్ల వూరి విశేషాలు చెపుతూ వుంటే. ఇద్దరం కాంటీన్ కేసి నడిచాము. విశేషాలు చెప్పటం అయాక వాడు, "ఒరే నేను ఓ సంవత్సరం క్రితం ఇదే టైములో ఆఫీసుకు వస్తే నువ్వేమన్నావో గుర్తుందా?" అన్నాడు.


"ఏమన్నానేమిటి?"

"ఇది ఆఫీసు టైము. ఇప్పుడు నీతో మాట్లాడుతూ కూర్చుంటే నా టైమంతా వేస్టవుతుంది. సాయంకాలం మా యింటికిరా, అన్ని విషయాలు తీరిగ్గా మాట్లాడుకుందాము అని పెద్ద పోజుపెట్టి చెప్పలేదూ"

"ఒప్పుకుంటానురా అన్నాను. ఇంకా చాలా అనేవాణ్ణి. దొంగతనం అంటే ఏదన్నా వస్తువు ఎత్తుకు పోవటమేకాదు, మనం పని చేయటానికి ఒప్పుకున్న టైముకు డబ్బు



## అగ్రదర్శకుడు



తెలుగు తెరకేగాక భారతీయ చలన చిత్ర రంగంలోనే ఎనలేని కీర్తి నందుకున్న సుప్రసిద్ధ చలన చిత్ర దర్శకుడు నిర్మాత శ్రీ బి. యన్. రెడ్డిగారికి దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు లభించడంతో చిత్ర పరిశ్రమలోను, పత్రికా ప్రపంచంలోను, ప్రేక్షకలోకంలోను కూడా హర్షాతి రేకం యినుమడించింది.

# ఓ గుమస్తా కథ

తీసుకుంటూ, అంటే నెల నెలా జీతం పుచ్చుకుంటూ పని చేయకపోవటంకూడా దొంగతనమే అంటుండే వాణ్ణి. ప్రస్తుతం అటువంటి దొంగతనమే నేనూ చేస్తున్నాను, చేస్తున్నానని నాకూ తెలుసు. సరే, అవన్నీ ఇప్పుడు దేనికిలే. సాయంకాలం మా యింటికి రా, అన్నీ తీరిగ్గా మాట్లాడుకుందాం. అన్నట్లు రాత్రికి నీ భోజనం మా యింట్లోనే. మళ్లీ భోజనం చేయనంటే కుదరదు. అమ్మతో నీక్కూడా వంట చేయమని చెపుతాను.'' అన్నాను

కాఫీ అయిన తర్వాత, బయటదాకా వాడితో వెళ్లి సాయంకాలం మరీ మరీ భోజనానికి రమ్మని చెప్పి మా డిపార్టుమెంటు వైపు నడిచాను.

మళ్లీ సీట్లోకి వచ్చి కూచున్నానన్న మాటేగాని పనిమీద మనసు లగ్నం కావటం లేదు. యధాప్రకారంగా లంచ్ కానివ్వటం, మళ్లీ మధ్యాహ్నం ఓ గంట సీరియస్‌గా పని చేయటం జరిగిపోయాయి. నాలుగింటికల్లా ఆనాటికి చేయాల్సిన వర్కు ముగించాను.

ఊరికే కూర్చుంటే మనసు మనసుదగ్గర వుండదు. గోపి రాకమాటి మాటికి నా మనస్సును గతంలోకి లాక్కెడుతోంది.

ఉద్యోగంలో చేరిన కొత్తల్లో దేశంలో ప్రతి ఆఫీసులో పెరిగిపోయిన లంచగొండితనం, ఆఫీసులు పనిచేస్తున్న తీరు, వాటిని బాగు చేయటానికి గల మార్గాలు, ప్రతి వుద్యోగిలోనూ రావల్సిన మార్పులు మొదలైన వాటిగురించి తీవ్రంగా ఆలోచిస్తూండేవాణ్ణి. మార్గాలు కొన్ని స్నేహితులకు చెప్తే, వాటిని అందరూ విని, ''బోరుకొట్టి చంపేసావురా, బాబు'' అంటుండేవాళ్ళు.

ఓ రోజు యీ విషయంమీద మా బావతో రెండు గంటలు పోట్లాడాను. ఆ రోజు మా బావ తను ఏదో ఆఫీసులో పని తొందరగా ఎలా పూర్తిచేసిందీ, ప్యూనుకు, గుమాస్తాకు ఎంత ముట్టచెప్పిందీ, అమ్మతో ఏదో ఘన కార్యం చేసినట్లుగా చెపుతుంటే విని సహించలేకపోయాను:

''అసలు మీలాటివారు వుండబట్టే దేశం యిలా పాడయిపోయింది. ఎవరి స్వార్థం కొద్దీ వారు పనులు తొందరగా అవాలని లంచాలు ఇస్తూంటే పుచ్చుకునేవాళ్ళు తీసుకోకేం చేస్తారు? అందరూ ఇవ్వటం మానేస్తే పుచ్చుకునేవాళ్లు పని చేయటం మానేస్తారా, అప్పుడు వచ్చినట్టు ప్రయారిటి ప్రకారం పనులు చేస్తారు. నువు ఇలా ఇవ్వటం మూలానా, నీకంటె ముందు వచ్చిన వాడిపని నీ పనికంటె వెనక అవుతుంది. అంటే నువు ఇన్‌డైరక్టుగా వాడికి అపకారం చేస్తున్నట్లే. ఇదేం పెద్ద ఘనకార్యంకాదు'' అన్నాను ఆవేశంగా.

దాంతో మావాడికి ఒళ్ళు మండిపోయింది. అయినా ఏం చేస్తాడు, తను చేస్తున్నది తప్పని వాడికీ తెలుసు. ఇక వేరే మార్గం లేక మా ఆఫీసుమీద విరుచుక పడ్డాడు.

''వెధవ నీతులు చెప్పకు. మీ ఆఫీసు మాత్రం ఏమన్నా తీసిపోయిందా, ఒక్కొక్క ఫైలు కదలటానికి ఎంత టైము పడుతుందో అందరికి తెల్సు. లంచం ఇవ్వటం ఎంత నేరమో, జీతం పుచ్చుకుంటూ ఆఫీసు టైములో పని చేయక పోవటం కూడ అంతే నేరం. ముందు నీ సంగతి చెప్పు. నువ్వు తీసుకుంటున్న జీతానికి, న్యాయంగా ఆరున్నర గంటలు పని చేయాలి. కనీసం నాలుగు గంటలైనా పని చేస్తున్నావా'' అన్నాడు.

''ఇతరుల సంగతి ఏమోగాని నేను మాత్రం నేను సిన్సియర్‌గానే పని చేస్తున్నాను. ఫైళ్ళు కదలటమంటావా, అది అందరిమీదా ఆధారపడి వుంటుంది. గుమస్తా ఎంత తొందరగా చేసినా, ఆఫీసరు దాని మీద సంతకం పెట్టటం ఆలశ్యం అయితే ఎవడేం జేస్తాడు. అందుకే నామీదా, మా ఆఫీసుమీదా ఎగరటం మాని నేను చెప్పేది కొంచం ఓపిగ్గా విను. నేనూ అనేది అదేకదా, అందరిలో మార్పు రావాలని. కొన్ని కొన్ని చిన్న విషయాలే తీసుకుందాం. ఫైళ్లు కదలకపోవటానికి మొదటి కారణం మొదట్నుంచి వస్తున్న 'రెడ్ టేపిజం'. ఈ రోజు ఆఫీసరు టేబుల్‌మీదకు ఫైలు వచ్చిందనుకో, ఆఫీసరు ఖాళీగావున్నా దానిమీద సంతకం పెట్టడు. 'ఇవాళే కదా, వచ్చింది దీనికి అప్పుడే ఏమిటి తొందర' అనుకుంటాడు. నిజానికి చెక్ చేసి సంతకం పెట్టటం అయిదు నిమిషాలకన్నా ఎక్కువ టైము తీసుకోకపోవచ్చు. ఇవాళ్టి ఫైలుమీద రెండు మూడు రోజుల తర్వాత గాని సంతకం పెటకపోవటం అలవాటైపోయింది మన వాళ్లకు. అలాగే గుమస్తాగూడా ఏ రోజు లెటర్సు ఆ రోజు అటెండవడు. కారణం మామూలే. 'ఇవాళే కదా వచ్చింది, వీటికేమిటి తొందర' అనుకునే మనవాళ్ల మనస్తత్వం. అలాగే ఓ గుమాస్తా శలవు పెడితే, పక్క క్లర్కుకు ఆ వర్కు తెలిసినా, ఎవరైనా వచ్చి అడిగితే, 'కన్‌సరన్డ్ క్లర్కు' రాలేదని చెపులాడే తప్ప, తను చచ్చినా ఆ పని చేయడు. నిజానికి ఆ పని పది నిమిషాలకన్నా ఎక్కువసేపు పటకపోవచ్చు.'' అన్నాను కొద్దిగా వూపిరి పీల్చుకుంటూ.

మళ్లీ నేనే, ''ఏ రోజు ఫైళ్లు ఆ రోజు సంతకం పెడితే కొంపలేమీ మునిగిపోవని ఆఫీసర్లు, పక్కవాడి వర్కు చేయటం పాపం కాదని ప్రతి గుమస్తా అనుకుంటే తప్ప ఈ ఆఫీసులు బాగుపడవు'' అన్నాను.

''ఒరే నువు చిన్నవాడివి, నీకు యీ వుద్యోగాల్లో వుండే సాధక బాధకాలు తెలియవు. నేను మాత్రం గవర్నమెంటు సర్వీసులోలేనా, నాకీ విషయాలన్నీ తెలియవా, ఇవన్నీ వింటానికి బాగుంటాయేకాని, ఆచరణలో పెట్టటం చాలా కష్టం. ఇక్కడిస్తే,

(32 వ పేజీ చూడండి)

ఇచ్చావుగాని, మీ కొలీగ్సు ముందు యిటువంటి లెక్చర్లు ఇవ్వకు. అనవసరంగా అందరి ముందూ తేలికయిపోతావు. అన్నట్టు ఎన్నడూ ఇతరుల వర్కు విషయంలో జోక్యం కలుగజేసుకోకు. అనవసరంగా కష్టాల్లో పడతావు. అనుభవంమీద చెప్తున్నాను. తర్వాత నీ యిష్టం. నా పిచ్చిగాని ఇంకో రెండు మూడు సంవత్సరాలు పోతే ఇవన్నీ నీకు తెలియవా, ఎప్పటికి యిలానే వుంటావేమిటి, నువు మారకుండా వుంటే చాలు ఇతరులను మార్చినంత ఫలం'' అన్నాడు.

''ఛాలెంజ్ బావా, నేనెప్పటికీ ఇలానే వుంటాను. ఎట్టి పరిస్థితుల్లోనూ, నా ఆశయాలకు భిన్నంగా పోను'' అన్నాను.

''అనవసరంగా వెధవ లెక్చర్లివ్వకు. కాలమే చెపుతుందిగా'' అన్నాడు బావ.

'అవును బావ చెప్పిందే కరెక్టు' అని మనసులో అనుకోబోయి పైకే అనడం, ఆఫీసు బెల్ మోగటం ఒకేసారి జరిగాయి.

మెల్లగా ఆఫీసు నుంచి బయటపడి, సిటీ బస్‌లో ఒళ్ళు హూనం చేసుకుని, ఆరున్నరకు ఇంటికి చేరాను.

అమ్మతో గోపికూడ భోజనానికి వస్తున్నాడని చెప్పి, స్నానం కానిచ్చి, బయట గదిలో కొచ్చి కూర్చున్నాను.

గోపి ఎప్పుడు వస్తాడా, వాడితో 'నేనిప్పుడు మామూలు మనిషిని. నాకు ఎటువంటి ఆశయాలులేవు, అందరిలా బతకటమే నా లక్ష్యం కూడాను' అని ఎప్పుడు చెపుతానా అని ఎదురు చూస్తున్నాను.

చెప్పిన దానికంటే ఓ గంట ఆలస్యంగా వచ్చాడు గోపి. వస్తూనే ''సారీరా, కొంచెం ఆలశ్యమైంది. సారీ చెప్పానుగా. ఇక ఇండియన్ పంక్చుయాలిటీ మీద లెక్చరు మాత్రం ఇవ్వకు'' అన్నాడు నవ్వుతూ.

నేను 'ఫర్వాలేదులేరా' అనబోవటం, వాడు నా సమాధానం కోసం ఎదురు చూడకుండా సరాసరి వంటింట్లోకి వెళ్లిపోవటం జరిగిపోయాయి.

నేనింకా ఆలోచిస్తుండగానే, వాడు మా అమ్మకు నమస్కారం చెప్పటం, కులాసాగా వున్నారా అని అడగటం, తర్వాత వాళ్ళ వాళ్ళంతా కులాసాయేనని చెప్పటం, ఇంకా ఏవో విశేషాలు మాట్లాడటం, ఆ తర్వాత గదిలోకి వచ్చి నా ఎదురుగా కూర్చోవటం జరిగిపోయాయి.

# ఓ గుమస్తా కథ

(18వ పేజీ తరువాయి)

నేను సీరియస్‌గా ''ఒరే ఇంకెప్పుడూ లేటుగా వచ్చినందుకు క్షమాపణలు చెప్పకు. నేనిప్పుడు అతి మామూలు మనిషిని. నేను కూడ చెప్పిన దానికంటే ఓగంటో రెండు గంటలో ఆలశ్యంగా వెళ్ళటం నేర్చుకున్నాను'' అన్నాను.

వాడు నన్ను ఆశ్చర్యంగా చూస్తుండిపోయాడు.

అవును, నేను అదివరకు ఇచ్చిన లెక్చర్లు ఎలా మర్చిపోగలడు. లేటుగా రావటం ఓ జబ్బని, ఆరింటికి వస్తామని చెప్పి ఏడింటికి వచ్చే బదులు ఏడింటికే వస్తామని చెప్పితే ఏం పోతుందని, నిజంగా చెప్పిన టైముకు రావటానికి వీలున్నా 'ఓ అరగంట లేటుగా వెడితే ఏం పోతుందిలే! అనుకునే మనవాళ్ళ మనస్తత్వాన్ని వీలు దొరికినప్పుడల్లా విమర్శిస్తుండే వాణ్ణి.

తర్వాత వాడే ''అయితే ఇవాళ నాకు లెక్చర్లబోరు తప్పిందన్నమాట. ఎంత సుదినం ఈరోజు హాయిగా అమ్మాయిల గురించో, సినిమాల గురించో కబుర్లు చెప్పుకుందాం. చెప్పరా, మీ ఆఫీసులో అమ్మాయిలు ఏమంటున్నారు.''

ఈమాటే వాడు ఓ సంవత్సరం క్రితం అనివుంటే ఈ పాటికి వాడి మొహం నా చివాట్లతో వాచిపోయుండేది.

కాని ఈనాటి పరిస్థితే వేరు. ''అలాగే చెప్పుకుందాం గాని నేను ఇలా మారిపోవటం నీకు ఆశ్చర్యంగా లేదూ'' అన్నాను.

''అవున్రోయ్ అది పాయింటే. తొందరగా చెప్పు నీ ఆశయాల మేడలో నుంచి దిగి వచ్చి మాలో కలిసిపోవటానికి గల కారణాలు'' అన్నాడు.

నేను టీపాయ్ మీద వున్న నాడైరీ తీసి వాడికిచ్చి ''ఇది చదవరా అంతా నీకే తెలుస్తుంది.'' అన్నాను.

తర్వాత నేనే ''ఇదంతా చదవటం నీకు బోరుకొడుతుంది గాని నేనే అక్కడక్కడా చదివి వినిపిస్తాను'' అన్నాను.

నేను ఓ పేజి తీసి చదవబోయిన వాణ్ణి ఆగి, ''మా డిపార్టుమెంటు, మూడ్నెల్లకొకసారి, ఇంక్రిమెంట్సు ఇన్‌స్టాల్‌మెంటు కట్టమని, లోన్సు తీసుకున్నవాళ్లకి 'ఇంటిమేషన్లు' పంపించాలని నీకు తెలుసను కుంటాను'' అన్నాను.

''తెలుసులేవోయ్. అసలు మాట్లాడితే, మీ డిపార్టుమెంటు వర్కంతా నాకు తెల్సు గాని, ఆ చెప్పేదేదో తొందరగా కానీ'' అన్నాడు.

నేను చదవటం మొదలు పెట్టాను

జనవరి 25—ఇంకా ఇంక్రిమెంట్సు ఇన్‌స్టాల్‌మెంటు కట్టటానికి ఐదురోజులు మాత్రమే వుంది. ఇంతవరకు ఇంటిమేషన్లు పంపలేదు, అందరికి రాయవలసిన, ఫైళ్ళు 'డిస్ట్రిబ్యూట్' చేస్తాడేమోనని ఎదురు చూసాను. అయనలో చలనంలేదు. మిగతా వాళ్ళందరూ మాకేం పట్టిందన్నట్టు కూర్చున్నారు. నేనే వుండబట్టలేక ఆఫీసరుతో 'ఇంటిమేషన్లు వెళ్ళలేదండి' అన్నాను.

'ఇంకా పంపలేదా, తొందరగా రాసి పంపించండి' అని గోడకు చెప్పినట్టు చెప్పి

## ఆకస్మిక మరణం



ఆదుర్తి సుబ్బారావుగారు తెలుగులోను హిందీలోను తీసిన చలన చిత్రాలు అన్ని వర్గాలవారి మన్నన పొందటమేగాక నిర్మాతలకు కనకవర్షాన్ని, ప్రశంసా పత్రాలని కురిపించాయి. ఎందరో 'తార'లను తయారు చేసిన శ్రీ సుబ్బారావుకు అఖిలభారత స్థాయి పేరు ప్రతిష్టలున్నాయి.

తోడికోడళ్ళు, మూగమనసులు, దర్పణ్, మిలన్ లాంటి ఎన్నో చిత్రాలను వెండితెర కెక్కించిన ఆయన 53 సంవత్సరాల చిన్నవయస్సులోనే కన్ను మూయడం తెలుగు చిత్ర రంగం దురదృష్టం. వారు లేనిలోటు తీరనిది.

## విద్యార్థులు చేసిన టాక్సీ కారు

అమెరికాలో ఒక కాలేజీలో చదివే విద్యార్థులు కొందరు చేరి ఒక కొత్త రకం టాక్సీ కారును రూపొందించారు. ఈ టాక్సీ డ్రైవర్‌కి దొంగలు దౌర్జన్యం చేస్తారనే భయం ఉండదు. తన టాక్సీలో అటువంటి దొంగ లెవరైన ఎక్కినట్టు అనుమానం వస్తే, డ్రైవర్ వాళ్ళకి తెలియకుండానే ఆ టాక్సీ తలుపులు బంధించివేసి, సరాసరి పోలీసు స్టేషన్‌కి తీసుకెళ్ళి అప్పగించవచ్చు.

డ్రైవర్ సీటు చుట్టూ బులెట్ దూరని సీటు తెర ఏర్పాటు చేశారు. డ్రైవర్‌కి ప్యాసింజర్లు బాడుగ డబ్బులు ఇవ్వటానికి ఒక వంకర కంత మాత్రం ఉంటుంది. డ్రైవర్‌కి అనుమానం వస్తే చప్పుడు కాకుండా ఒక బిస నొక్కితే తలుపులు బంద్ అవుతాయి. డ్రైవర్‌ని వాళ్లేమీ చేయలేరు. వెస్ట్ వాషింగ్టన్ స్టేట్ కాలేజీ విద్యార్థులు దీనిని నిర్మించారు.

అమెరికా ప్రభుత్వం ఇటువంటి టాక్సీకారు కావాలని చేసిన ప్రకటన చూసి ఈ విద్యార్థులు అలా చేశారు.

మళ్ళీ ఆయన తన పనిలో మునిగిపోయాడు. నాకు ఒళ్ళు మండిపోయింది. అలా చెపుతే ఎవరూ రాయరని ఆయనకూ తెలుసు. కాని మనలో మనకు ఎన్నివున్నా పబ్లిక్‌కి అసౌకర్యం కల్గించకూడదని, నేనే సాయంకాలంకల్లా అన్నీ పూర్తిచేసి సంతకానికి పెట్టాను. ఆయనకు అన్నీ నేనే రాశానని తెలిసికూడ, కనీసం మర్యాదకైనా 'అయిపోయినాయా' అని కూడ అడగలేదు. 'ఆయన పొగిడితే మనకు ఒరిగేదేమిటి, పొగడకపోతే పోయేదేమిటి' అని మనసును తృప్తిపరచుకున్నాను.

జనవరి 27 – పదింటికి ఆఫీసుకు వచ్చాను. ఫైళ్లన్నీ యథా ప్రకారంగా ఆఫీసరు టేబుల్‌మీద వున్నాయి. 'ఫర్వాలేదు, ఇవాళ డిస్పాచ్ అవుతాయి' అనుకున్నాను.

కాని సాయంకాలం నాల్గింటివరకు ఆఫీసరు వాటివంక కన్నెత్తి చూడలేదు. నాకు కాస్త కష్టం వేసింది. చేరవలసిన వాళ్లకి టైముకు చేరకపోతే, ఎంత కష్టపడి రాస్తే మాత్రం ఏం ప్రయోజనం. అదేమాట పక్కన వున్న ప్రసాదుతో అన్నాను. నేనంటే ఆఫీసులో అందరికి ఒకరకమైన తేలికభావం. దొరికిందే చాలని ప్రసాదు, 'మీరు కష్టపడి రాసిందేముందండి. మీకు జీతం ఇస్తున్నారు. మీరు రాస్తున్నారు. అంతే. ఆఫీసరు సంతకం పెడితే మీకెందుకు, పెట్టకపోతే మీకెందుకు' అన్నాడు.

'ఇది నా పననో, లేక నా పని కాదనో అనటమే తప్పు, అసలు మొత్తంమీద, చేసిన పనివల్ల ఏమన్నా వుపయోగం వుందా, లేదా' అని చూసేదెవడు ?

## ఓ గుమస్తా కథ

జనవరి 28 – ఇవాళ వస్తూనే ఆఫీసరు టేబుల్ వంక చూసాను. అక్కడ ఫైళ్లు లేవు. 'సంతకం అయివుంటాయి. ఈ రోజు డిస్పాచ్ అవుతాయి' అనుకున్నాను. సాయంకాలం ఏదో ఫైలుకోసం, వెనకవున్న ఆల్మైరా వెతుకుతుంటే, అక్కడ నేను రాసిన ఇంటిమేషన్లు ఫైళ్ళతో సహా క్షేమంగా కనిపించాయి. అదేమిటని ప్యూన్‌ని పిల్చి అడిగితే 'డిస్పాచ్‌కి పెట్టటం మర్చిపోయాను' అని తలబిరుసుగా సమాధానం ఇచ్చాడు.

ఆఫీసరుకు కంప్లయింట్ చేద్దామనుకుని దానివల్ల ఫలితం ఏమీ వుండదని ఆ ప్రయత్నం విరమించుకున్నాను. ఇంటిమేషన్లు త్వరగా డిస్పాచ్ అవ్వాల్సిన అవసరం గురించి ప్యూన్‌కి విడమర్చి చెపుదామనుకున్నాను గాని, 'వాడితో ఆర్గ్యూ చేయటం అశుద్ధం మీద రాయి వేయటం లాటిదని' ఆ ప్రయత్నం కూడా మానుకున్నాను.

ఫిబ్రవరి 5–ఇవాళ ఆఫీసుకు వెళ్లేటప్పటికి ఆఫీసరు ఎదురుగా ఓ పెద్ద మనిషి కూర్చుని వున్నాడు. ఆయన చేతిలో వున్నది నేను పంపిన ఇంటిమేషనేనని గ్రహించాను. దాన్లో కూడికలో ఓ పదిరూపాయలు తేడా వుందిట. ఆఫీసరు పిలిచి అడిగినపుడు 'ఆ రోజు చాలా హడావిడిగా రాశానండీ, ఒకటి రెండు కేసుల్లో చిన్న తప్పులొస్తే వచ్చి వుండవచ్చు. అయినా దానివల్ల పెద్ద నష్టమేమీలేదు, ఎకవుంట్సు టాలీ చేసేటప్పుడు అదే బయటపడుతుంది. నెక్స్ట క్వార్టర్‌కి కట్టేటప్పుడు యీ పదిరూపాయలు కూడ కలిపి కట్టించవచ్చు!' అన్నాను.

ఆఫీసరు వ్యంగ్యంగా "ఈ ఒక్క తప్పయితే ఫర్వాలేదండీ, ఇంకా ఇటువంటి తప్పులు ఎన్ని రాశారో", అన్నాడు.

అవమానంతో తల వంచుకున్నాను. దారుణంగా పార్టీ ముందు ఫూల్‌ని చేసాడు. అందరూ రాయవలసిన ఇంటిమేషన్లు నే నొక్కణ్ణే రాసినపుడు కనీసం 'రాసేసారా' అననప్పుడు కూడా నే నేమీ బాధపడలేదు. పబ్లిక్‌కి ఇన్‌కన్వీనియన్స్ లేకుండా టైముకు అందించగలిగానని తృప్తిపడ్డాను. కాని ఇవాళ ఇతరుల పనికూడా చేసిన పాపానికి ఫలితంగా బయటవాడి ముందు అవమానం పాలయ్యాను. అవును, బావ చెప్పిందే కరెక్టు, ఎప్పుడూ ఇతరుల పని నెత్తిన వేసుకో కూడదు. 'కుక్కపని కుక్కే చేయాలి గాడిద పని గాడిదే చేయాలి!'

తర్వాత ఓ ముప్పయి పేజీలు తిప్పాక

మార్చి 5–ఇవాళ సుందరం ఆఫీసుకు వచ్చాడు. ఆ రోజుకు వుండిపొమ్మని ఎంత బతిమాలినా, 'ససేమిరా' అన్నాడు. కలవక కలవక చాలా కాలానికి కలిసాడు కదా వాడితో కలిసి కాస్త కాఫీ తాగుదామని కాంటీన్‌కి వెళ్లాను అక్కడ ప్రసాద్ వున్నాడు. చాలా వ్యంగ్యంగా నవ్వుతూ, 'మీరు యీ టైములో కాంటీన్‌కి రావటమా వుండండి బయటకు వెళ్లి చూసొస్తాను, సూర్యుడేమన్నా వుత్తర దిక్కున వున్నాడేమో' అంటూ బయటకు నడిచాడు. 'ఆఫీసు టైములో పూరికే తిరగడంకన్న పనిచేస్తే నష్టమేమిటని' ఒకసారి ఆయనతో అన్నందుకు ఫలితం యిది.

మార్చి 30— 'తొందరగా పనులు జరగటానికి ఏ ఫైలు ఎక్కడ వుంటుందో తెలుసుకోవటం అవసరమని' అనుకుని, అన్నీ తెలుసుకున్నాను. ఇవాళ ఏదో ఫైలు తెమ్మని ఆఫీసరు ప్యూన్ని అడిగాడు. 'అది కనబడటం లేదండి, ఆయన్నడగండి, ఆయనకు ఏ ఫైళ్లు ఎక్కడ వున్నాయో తెలుస్తాయి' అని నా వైపు చూపించాడు ప్యూను. ప్యూన్ని వెతికి పట్టుకురమ్మనాల్సింది పోయి. ఆఫీసరు నన్నే వెతికి పట్టుకురమ్మన్నాడు. ఆఖరికి ప్యూను పని కూడా నేనే చేయవలసి వచ్చింది. చేసేవాడుంటే నెత్తిన ఏపని రుద్దటానికైనా వెనుకాడరు ఈ పెద్దమనుషులు. అసలు ఇదంతా నేనుఇచ్చిన చనువే. ఒకటి రెండుసార్లు ప్యూను


డిపార్టుమెంటులో లేనప్పుడు ఫైళ్ళు వెతికి యిచ్చిన పాపానికి. ఈరోజు ప్యూను వున్నా నేనే వెతికి ఇవ్వాల్సి వచ్చింది. అలా యింకో క్లర్కును వెతికిమ్మనటానికి ఆఫీసరుకు ఎన్ని గుండెలుండాలి. అంతా నేను చేసుకున్నదే. పబ్లిక్‌కి ఇన్‌కన్వీనియన్సు కలిగించకూడదని వాళ్ళకోసం వీలున్నంతవరకు ఏపని అయినా సరే చేయాలనుకున్న పాపానికి, డిపార్టు–మెంట్‌లో ప్రతి అడ్డమైన వెధవ, ఏది కనబడకపోయినా. 'అదేది, ఇదేది' అని నన్నే అడుగుతారు. ఆఖరకు మొన్న ఏదో ఒక పని అవ్వకపోతే ఆ వర్కు నా పక్కవాడిదని తెలిసి కూడా, అతన్ని అడిగే ధైర్యంలేక 'అదవలేదేమని' నన్ను అడిగాడు మా ఆఫీసరు. ఇక నేను స్ట్రెయిన్ భరించలేను. డిపార్టుమెంట్ సంగతి, పబ్లిక్ సంగతి దేముడెరుగు, రేపటి నుంచి నా పనేదో నేను చూసుకుంటాను. కాదు, నా పనికూడ సొంతం చేయను. కొంత చేసి కొంత పెండింగులో అట్నే పెడతాను. నాపని అయిపోయిందని తెలిస్తే పక్కవాడికి హెల్ప్ చేయమంటాడు మా బాస్ ఎప్పుడైతే ఆమాట మా ఆఫీసరు నోటివెంట వస్తుందో, ఆ క్షణాన్నే వాడి వర్కంతా నా మొహాన తోసి నా పక్కవాడు బయటకు పోతాడు. ఇక ఆ బాధ భరించడం నా వల్ల

# ఓ గుమస్తా కథ

కాదు. రేపట్నించి నా వర్కు కొంచెం కొంచెంగా చేసుకుంటాను.

డైరీలో ఇంకో పేజీ తీసి చదవబోయాను.

"అపరాబాబు, ఆపు సంగతంతా తెల్సింది. ఇంకా ఇటువంటి సంఘటనలు చాలా జరిగాయి. దాంతో నీకు వర్క్ చేయాలన్న వుత్సాహం చచ్చిపోయింది. అవునా, కాని ఒక్క సంగతి చెప్పనా, నువ్వీ విషయాలన్నీ ఆఫీసులో రెండు సంవత్సరాలు పని చేసాక కాని తెలుసుకోలేక పోయావు. మేం ఆఫీసులో చేరకముందే ఇవన్నీ తెలుసుకున్నాం. అంతే



తేడా. మీ బావ చెప్పేవాడు గుర్తుందా, 'ఆఫీసర్ని ప్లీజ్ చేయాలనుకోవటం, ఎడారిలో ఎండమావికోసం పరిగెత్తటం లాటిదని' అన్నాడు గోపి నాసోది ఆపమన్నటుగా ఒకచేయి చూపిస్తూ.

"ఒరే ఇన్ని మాటలెందుకురా, ఆఫీసులో పని చేసేవాడికన్నా చేయనివాడికే ఎక్కువ గౌరవం ఇస్తారని ఏ క్షణాన్నయితే తెలుసుకున్నానో, ఆ క్షణాన్నే నా ఆశయాలకు, ఇంకా ఏమన్నా వుంటే వాటికి తిలోదకాలు ఇచ్చి అందర్లో కలిసిపోయాను. ఇప్పుడు చాలా హాయిగా వున్నాను తెలుసా" అన్నాను.

"వెరి గుడ్ మై బాయ్. ఇప్పటికైనా నిజం తెలుసుకున్నావు. భోంచేసి, ప్లాజాలో మంచి సెక్సు పిక్చరుంది, పోదాం" అన్నాడు వాడు.

నా బుద్ధి మారినందుకు, మావాడి బుద్ధి మారనందుకు నాకు నవ్వాలో ఏడవాలో తెలియలేదు.

ఇంతలో 'ఏమిట్రా వెధవ కబుర్లు, భోజనానికి లేవండి' అన్న అమ్మ కేక వినిపించింది.

అమ్మ భోజనానికి పిలవటంలో ఏ మాత్రం మార్పులేదని, ఇద్దరం నవ్వుకుంటూ భోజనానికి లేచాం.


పండుగల ఆనందాన్ని పూర్తిగా అనుభవించేందుకు
పట్టుచీరలు తయారు చేయుటలో ప్రసిద్ధి గాంచిన
M/s డి.యస్. మల్లికార్జున్ & బ్రదర్ వారి నూతన విక్రయశాల
లక్ష్మీ సిల్క్ బజార్
బిషన్‌లాల్ మార్కెట్ · తిలక్‌రోడ్ · ఆబిడ్స్ · హైదరాబాద్-500001 కు దయచేయండి!
మావద్ద ధర్మవరం, కంచి, బెనారస్, ఆరణి, బెంగుళూర్, షిఫాన్, చినాన్, జార్జెట్, క్రేప్, నైలెక్స్, నైలాన్, మల్‌మల్, శాంతినికేతన్, కళాక్షేత్ర - మరియు మిల్లు వస్త్రములు, యింకా అన్నిరకముల ప్రింటెడ్ సారీస్ దొరుకును ❋
CHANDRA